# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 27 | నవంబర్ | 2023 | పేజీలు: 10




## ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి




**జాజిరెడ్డిగూడెం, నవంబర్26(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి -ప్రజాస్వామ్యాన్ని నెలబెట్టండి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శంతో సమానం ఓటు అమ్ముకోవడానికి సిగ్గు లేదా అనే వాల పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ బీఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈదుల వీరపాపయ్య పాల్గొని మాట్లాడుతూ జై భారత్ చేస్తున్న జస్ట్ ఓటు క్యాంపెయిన్‌కి నా పూర్తి మద్దతు ఉందని తెలియజేశారు. ఈకర్యాక్రమంలో జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖద్దిజ్ఞాసి, గుండు వెంకన్న, జైభారత్ బీసీ పోరాట వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఖదిజ్ఞాసి దడిపల్లి వెంకట్, ఖదిజ్ఞాసి చరితశ్రీ, ఖదిజ్ఞాసి వెంకట్, సతీష్ పాల్గొన్నారు.

- గత ఎన్నికల్లో పలువురు అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కని వైనం
- ఈ సార్వత్రిక ఎన్నికల్లోనైన గతంలో కంటే ఓట్లు పెరిగేనా....?
- నాలుగు నియోజకవర్గాలలో అంతటా ఆసక్తికర చర్చ
- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పట్ల కనిపించని స్పందన
- గెలిచేందుకు అభ్యర్థుల.... ఫీట్లు... పాట్లు
- నాలుగు సెగ్మెంట్‌లలో అదే పరిస్థితి

# భయపెడుతున్న... భవిష్యత్...?

## జిల్లా వ్యాప్తంగా భాజాపా పరిస్థితి అగమ్యగోచరం



సూర్యాపేట జిల్లాలో భారతీయ జనతా పార్టీ శ్రేణుల్లో రసవత్తర చర్చ సాగుతుంది.... రానున్న రోజుల్లో తమ రాజకీయ భవిష్యత్ ఏమిటానే ప్రశ్న ఆ పార్టీ నాయకుల, కార్యకర్తల నుండే వినిపిస్తుంది...... జిల్లాలోని తుంగతుర్తి, కోదాడ, హుజుర్న గర్, సూర్యాపేట నియోజకవర్గాలలో పార్టీ విస్తరణకు కేంద్ర రాష్ట్ర నాయకత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో పార్టీ పట్ల పూర్తిస్థాయిలో నమ్మకాన్ని కలిగించ లేకపోతున్నాయనే చర్చ సాగుతుంది..... దీనికి కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న చందంగా బిజెపి విస్తరణ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా కనిపిస్తుంది....

2లో

**సూర్యాపేట నవంబర్ 26 మనం ప్రతినిధిః**

# ఆఖరిసారి అంటు కొంగ జపం





**సూర్యాపేట నవంబర్ 26 మనం ప్రతినిధిః** కాంగ్రెస్ నమ్మితే విద్యుత్ ఖతమేనని, దామోదర్‌రెడ్డి పాలనలో మూడు కోట్లాటుల, ఆరు కేసులు తప్ప, గ్రామాలు, పట్టణంలో జరిగిన అభివృద్ధి శున్యమని, ఇదే తనకు ఆఖరి సారి అంటు కొంగ జపం చేస్తున్న వారికి ఓటు వేస్తే భవిష్యత్ నాశనమే అవుతుందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం చివ్వేంల మండల పరిధిలో ఎన్నికల ప్రచారంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.....బిఆర్ఎస్ అంటే స్కీములు, కాంగ్రెస్ అంటే స్కాములు అని ఎద్దేవా చేశారు. తన పాలనలో ఏమి చేయలేదని అంటు దామోదర్‌రెడ్డి ఆయన పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటు ప్రశ్నించారు. అరగంటపాటు మాట్లాడలేని, నిలబడలేని నాయకులతో అయ్యేదేం లేదన్నారు. మనం వేసే ఓటు మనకు ఏం తెస్తుందో ఆలోచించి వేయాలని, పదవులు, సొంతలాభం చూసుకునే కాంగ్రెస్ నాయకులు ప్రజల మేలు కొరకు ఏం చేయలేరన్నారు. సూర్యాపేట ప్రజలను దశాబ్దాలుగా వేధించిన మూసీ మురికి నీరు, కరెంట్ కోతలు, ఆకలి దారిద్ర్యాలను పారదోలింది కారు గుర్తేనని, కరువుకాట కాలతో బీడు భూములుగా ఉన్న నియోజకవర్గ భూములకు గోదావరి జలాలను తీసుకువస్తామని, అన్నట్లుగానే జాలు పట్టేలా నీళ్లు తెచ్చామగుర్తుచేశారు. ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. 24 గం. పాటు రైతులకు వ్యవసాయానికి ఉచిత కరెంట్‌ను ఇస్తున్న ఘనత కేసిఆర్‌దేనని కొనియాడారు. సూర్యాపేటలో మరోసారి ఆశీర్వదిస్తే 25వేల మంది యువతీ యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా, డ్రైపోర్ట్ ఇండస్ట్రీయల్ పార్క్ తీసుకువస్తానని, దీని ద్వారా పేట రూపురేఖలే మారిపోతాయన్నారు. అంతేకాకుండా ఐటి పరిశ్రమలో 3000 ఉద్యోగాలకు విస్తరిస్తానని తెలిపారు. మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మంత్రి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బిజెపిలకు చెందిన నేతలు, కార్యకర్తలు కొందరు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.

**రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే నా ధ్యేయం**

నియోజకవర్గంలోని రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే నా ధ్యేయమని, అందుకు కావాల్సిన ప్రణాళిక నా దగ్గర సిద్ధంగా ఉందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట మండల పరిధిలోని రాజా నాయక్ తండా, లక్ష్మి నాయక్ తండా, చివ్వేంల మండల పరిధిలోని బడి, పీర్ల, మూన్యానాయక్, పాండ్యా నాయక్ తండాలలో ఇంటింటి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడే నాటి వరకు గిరిజనులను, తండాలను పట్టించుకున్న ప్రభుత్వాలే లేవని, స్వరాష్ట్రంలోనే అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరును అందిస్తున్నామని, తండాలకు రహదారులు **మిగతా** **2లో...**

# అధికారులు పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి




**భువనగిరి, నవంబర్ 26 (మనం న్యూస్):** పోలింగ్ నిర్వహణలో అధికారులందరూ వంద శాతం తమ బాధ్యతలను నెరవేర్చాలని, ప్రశాంతంగా పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకులు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో **మిగతా** **2లో...**

## ఎన్నికల దృష్ట్యా ఓటర్లు, ప్రజలు ఎన్నికల నిభందనలు, పోలీసు సూచనలు పాటించాలిః ఎస్పీ




- స్థానికేతరులు, ఓటరు కానీవారు గ్రామాల్లో వార్డుల్లో ఉండోద్దు
- కొత్త వ్యక్తులకు ఇండ్లల్లో, లాడ్జల నందు ఆశ్రయం ఇవ్వరాదు

**సూర్యాపేట, నవంబర్26(మనం న్యూస్):** ఎన్నికల సమయం సమీపిస్తున్నందున 28వ తేది సాయంత్రం 5గంటల నుండి ఎన్నికల రోజైన 30వ తేది సాయంత్రం వరకు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 48గంటల నిభందనలు అమలు **మిగతా** **2లో...**

## ఎన్నికల దృష్ట్యా ఓటర్లు, ప్రజలు ఎన్నికల నిభందనలు, పోలీసు సూచనలు పాటించాలిః ఎస్పీ

(మొదటి పేజి తరువాయి)

చేస్తున్నామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరగనున్న రోజు ముందు 48గంటల నుండి నిబందనల ప్రకారం స్థానికేతరులు, ఓటర్లు కాని వారు గ్రామాల్లో, వార్డుల్లో ఆశ్రయం తీసుకొని ఉండరాదన్నారు. హోటల్స్, లాడ్జల నందు కొత్త వ్యక్తులను ఉండనివ్వవద్దు, కొత్త వ్యక్తులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దన్నారు. అలాగే ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం మద్య దుకాణాలు సైతం మూసివేయాలన్నారు. దీనిలో భాగంగా 72గంటల ముందు నుండి ముమ్మరంగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తు గ్రామాల్లో పట్టణాలు, వార్డు నందు నిశితమైన నిఘా ఉంచుతున్నామన తెలపిఆరు. కార్డన్ సెర్చ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన నిబంధనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

**అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్పీ**

భారత రాజ్యంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమలలు వేసి గౌరవవందనం చేసి ఘనంగా నివాళి ఘటించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్‌సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, ఆర్‌ఐ నారాయణరాజు, ఆర్‌ఎస్‌ఐలు, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

పోలింగ్ రోజుకు 72 గంటల ముందు నుండి చేపట్టవలసిన విధులపై జనరల్ అబ్జర్వర్ సి.ఎన్. మహేశ్వరన్, పోలీస్ అబ్జర్వర్ విపుల్ కుమార్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్ నోడల్ బృందాలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వైలైన్స్, వీడియో వీవింగ్ బృందాలు నిరంతర తనిఖీలు చేపట్టాలని, హెూటళ్లు, విశ్రాంతి గృహాలు, బస్, రైల్వే స్టేషన్లు, చౌల్ట్రీ మొదలైన వాటిలో తనిఖీలు నిర్వహించాలని, ఇతర ప్రాంతాల వ్యక్తులు కనబడితే వాళ్లను నియోజక వర్గం నుండి బయటకు పంపాలని, అంతర్ జిల్లా చెక్ పోస్టులను పటిష్టం చేయాలని సూచించారు. మద్యం అక్రమ రవాణా, అమ్మకాలు, పంచడం వంటి కార్యక్రమాలు ఎక్కడా జరుగకుండా చూడాలని, ఎక్సైజ్ బృందాలు మిగతా టీముల సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో బ్యాలెట్ గోప్యతను కాపాడేలా చర్యలు ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల నిర్ణీత పరిధిలో బందోబస్తు పకడ్బందీగా అమలు చేయాలని, సెక్టార్ ఆఫీసర్లు పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని అన్నారు. పోలింగ్ రోజు కంట్రోల్ రూముల ద్వారా నిరంతర కమ్యూనికేషన్ పట్ల చర్యలు తీసుకోవాలని, కలెక్టరేటులో పోలింగ్ ప్రక్రియను వెబ్కాస్టింగ్ ద్వారా పరిశీలించాలని తెలిపారు. మీడియాలో అభ్యంతరకర వార్తలు, అపోహలు కలిగించే వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మెటీరియల్ పంపిణీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, హెల్ప్ డెస్కుల ఏర్పాటుతో పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ, తిరిగి తీసుకోవడం చెక్ లిస్టుల ప్రకారం పక్కాగా నిర్వహించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ల డైరీలను పోలింగ్ కేంద్రాలలోనే నమోదు చేసేలా సెక్టార్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఓటరు ఎడ్యుకేషన్, ఈవీఎం యంత్రాల మేనేజిమెంట్, పోలింగ్ మెటీరియల్ తరలింపు ఏర్పాట్లు, టీములు, చెకోపోస్టుల పనితీరు, కలెక్టరేటులో వెబ్కాస్టింగ్ నిర్వహణ, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలింగ్ ముందు రోజు వాహనాల ఏర్పాటు, వాటికి ఏర్పాటు చేసే జిపిఎస్ విధానం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో మెటీరియల్ పంపిణీ, హెల్ప్ డెస్క్ ఏర్పాట్లపై వివరించారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర ఎన్నికల నిర్వహణలో భద్రతా బలగాల ఏర్పాట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి అమరేందర్, ఎన్నికల వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# భయపెడుతున్న...భవిష్యత్...?

**సూర్యాపేట నవంబర్ 26 మనం ప్రతినిధిః** సూర్యాపేట జిల్లాలో భారతీయ జనతా పార్టీ శ్రేణుల్లో రసవత్తర చర్చ సాగుతుంది.... రానున్న రోజుల్లో తమ రాజకీయ భవిష్యత్ ఏమిటానే ప్రశ్న ఆ పార్టీ నాయకుల, కార్యకర్తల నుండే వినిపిస్తుంది...... జిల్లాలోని తుంగతుర్తి, కోదాడ, హుజుర్‌న గర్, సూర్యాపేట నియోజకవర్గాలలో పార్టీ విస్తరణకు కేంద్ర రాష్ట్ర నాయకత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో పార్టీ పట్ల పూర్తిస్తాయిలో నమ్మకాన్ని కలిగించ లేకపోతున్నాయనే చర్చ సాగుతుంది..... దీనికి కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న చందంగా బిజెపి విస్తరణ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా కనిపిస్తుంది.... 2018 అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో ఉన్న నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆ పార్టీ అభ్యర్థులు సార్వత్రిక ఎన్నికలో గెలిచి చెప్పుకునే విధంగా ఓట్లు అభ్యర్థులకు లభించలేదు..... సూర్యాపేట సెగ్మెంట్ తప్ప మిగిలిన అన్ని నియోజకవర్గ అభ్యర్థులకు కనీసం 5 పైచిలుకు ఓట్లు లభించకపోవడం చూస్తే ఆ పార్టీ పరిస్థితి ఇట్టే అర్థం అవుతుంది..... గత ఎన్నికల్లో సూర్యాపేటలో 39240 ఓట్లు, తుంగతుర్తిలో 3222 ఓట్లు, కోదాడలో 1670, హుజుర్‌నగర్‌లో 1555 ఓట్లు అదేవిధంగా 2019లో జరిగిన ఉప ఎన్నికల్లో హుజుర్‌నగర్ నుండి బరిలో నిలిచిన బిజెపి అభ్యర్థికి 2639 ఓట్లు మాత్రమే రావడం విధితమే..... ఒక్క సూర్యాపేట మినహ జిల్లాలోని మిగిలిన 3 సెగ్మెంట్‌లలో ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతయ్యాయి..... దీంతో ఈ సారి ఎలా ఉండబోతుందోననే ఆసక్తికరంగా ఈ విషయమై పార్టీ శ్రేణుల్లో తీవ్రంగానే చర్చోపచర్చలు జరుగుతుంది..... తాజాగా జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగానే ఆ పార్టీ అధిష్టానం ఎన్ని కర్యాక్రమాలు చేపట్టినప్పటికి పార్టీ విస్తీర్ణం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండటం గమనార్హం...... గత ఐదు సంవత్సరాలుగా జిల్లాలో ఎన్ని కార్యక్రమాలు, సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో సెగ్మెంట్‌లలో ఆ పార్టీ బూతుల కమిటీల ఏర్పాటు గణనీయంగా పెరిగిందని భాజాపా నాయకులు చెబుతుంటే, మరోపక్క అలాంటి పరిస్థితి కనిపించడంలేదని అభిప్రాయం రాజకీయ పరిశీలకుల నుంచి వినిపిస్తుంది..... తాజాగా సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో 4 నియోజకవర్గాలలో బరిలో ఉన్న అభ్యర్థులకు గతం కంటే అధిక ఓట్లు లభిస్తాయ అనే సందేహంకూడా పార్టీ శ్రేణుల్లో వినిపిస్తుంది..... తెలంగాణ రాష్ట్రంలో భాజాపాలో చోటు చేసుకున్న తాజా రాజకీయ పరిణామాలు ఏ మేరకు కలిసి వస్తాయో కూడా కాషాయ శ్రేణుల నుండి వ్యక్తం అవుతుంది...... ఇప్పటికే అధికార బిఆర్‌ఎస్‌పార్టీ భాజాపాలు ఒకే తాటి ముక్కలేనని విపక్షాల నేతలు బహిరంగంగానే విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే..... దీంతో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ కొంత ఇబ్బందికర పరిస్థితులను గత కొంతకాలంగా ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది..... తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలిస్తే బిసి వర్గాలకే ముఖ్యమంత్రి పదవిని ఇస్తామంటు ఇటివల ఆ పార్టీ స్పష్టం చేసినప్పటికి, కాషాయ భవిష్యత్ గ్రాఫ్ పెరిగినట్లు కనిపించడంలేదు...... ఏదిఏమైనా జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పేట జిల్లాలోని నాలుగు సెగ్మెంట్‌లలో ఏ మేరకు సత్త చాటనుందో వేచి చూడాలి మరి.

# ఆఖరిసారి అంటు కొంగ జపం

(మొదటి పేజి తరువాయి)

నిర్మించామని, గతంలో జరిగిన అభివృద్ధిని, తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని ప్రజలకు సూచించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 3,146 గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా చేసిన సిఎం కేసిఆర్ గిరిజనులకు ఆరాధ్యుడని, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలకు గురుకులాలను ఏర్పాటు చేశాడని కొనియడారు. భూమిలేని గిరిజనుల కోసం గిరిజన బంధు పథకం వస్తుందని వెల్లడించారు. బిఆర్‌ఎస్ పార్టీకి తండాలవాసులు అండగా నిలువాలని కోరారు.

**ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గోన్న మంత్రి**

రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన బిఆర్‌ఎస్ ప్రభుత్వానికే ఓటు వేసి గెలిపించాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కోరారు. ఆదివారం పట్టణానికి చెందిన గోల్డ్ వ్యాపారులు, భానుపురి భవన నిర్మాణ కార్మికులు, ముదిరాజ్ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... కార్మికులకు చేతి నిండా పని కడుపునిండా తిండి పెడుతున్న పార్టీ బిఆర్‌ఎస్ పార్టీనే అని, కేసిఆర్ పాలనలో అన్ని రంగాలకు ప్రాధాన్యం లభించిందని పేర్కొన్నారు. రోజుకురోజు విస్తరిస్తున్న సూర్యాపేట పట్టణం, రాబోయే ఐదేళ్లలో ఉన్న పట్టణానికి రెండింతలు అవడం ఖాయమన్నారు. అందుకు కారణం అదుపులో శాంతి భద్రతలు ఉండమేనని తెలిపారు. ప్రపంచ స్థాయికి వ్యాపార సంస్థలు పట్టణానికి క్యూ కడుతున్నాయని, గతం మాదిరిగా బెదిరింపులు, రౌడీ మామూళ్లతో భయంలేదన్నారు. ఆత్మీయ సమ్మేళనాలలో తనకు మద్దతు తెలిపాలని, గెలుపును ఆశీర్వదించాలని కోరారు.

**మంత్రి గెలుపుకై మేము సైతం అంటున్న యువత**

సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అందుకు మేము సైతం తోడ్పాటుని అందిస్తామంటు పార్టీ ప్రచారంలో యువత వాడవాడలా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయ్యాలని స్వచ్ఛందంగా అభ్యర్థిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని ప్రజలకు వద్దకు వెళ్లి జగదీష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ బిజెపిలను నమ్ముకుంటే నట్టేటా మునుగుతామని, సూర్యాపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన మంత్రిని గెలిపించాలని, మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌వి జిల్లా కోఆర్డీనేటర్ ముదిరెడ్డి అనిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.



**ఎన్నికల ప్రచారంలో మంత్రి సతీమణి**

అసెంబ్లీ ఎన్నికల ప్రచార ంలో భాగంగా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత ఆదివారం పట్టణంలో పలు వార్డులలో ఇంటింటికి బిఆర్‌ఎస్ పార్టీ మానిఫేస్టోను వివరిస్తు, బిఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

**చిన్నారులకు ఆప్యాయంగా కరచలనం చేసిన మంత్రి**

మినిస్టర్ అంటే అసలైన అర్థం సర్వెంట్ అని, అందుకు తగినట్లుగానే సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చిన్న పెద్ద తేడాలేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తు ప్రచారంలో అందరిని కలుస్తు అభివాదం చేస్తు వెళుతున్నారు. అందుకేనేమో పిల్లలకు కూడా ఆయనపై ఎంతో అభిమానం. ప్రచారంలో భాగంగా వెళుతున్న మంత్రికి చిన్నారులు కనిపించడంతో వారిని ఆప్యాయంగా పలకరించారు. దీంతో చిన్నారులు మంత్రికి షేక్‌హ్యాండ్ తీసుకోడానికి పోటీ పడ్డారు.

# బిఆర్‌ఎస్ పాలనలో సంపన్న వర్గాలకు మాత్రమే మేలు జరిగింది

**సూర్యాపేట నవంబర్ 26 మనం ప్రతినిధిః** గత పదేళ్లలో బిఆర్‌ఎస్ పాలనలో సంపన్న వర్గాలకు మాత్రమే మేలు జరిగిందని, పేద, మద్యతరగతి ప్రజల జీవితాలు అధ్వాన్నంగా మారాయని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని 27, 28, 29 వార్డులలో పార్టీ ప్రచారంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... అమరుల త్యాగం, ఆరు దశాబ్ధాల పోరాటం, సోనియా గాంధీ ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అలా ఏర్పడిన రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబం, కొంతమంది బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు లాభపడ్డారని, ప్రాణత్యాగం ఒకరిది బోగాలు ఒకరిదిగా రాష్ట్రంలో కొనసాగుతుందనిఅన్నారు. కేసిఆర్ మాయ మాటలతో ప్రజలను మోసం



చేస్తువస్తున్నారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రాలేదని, యువత నిరాశ నిస్ప ృహలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహాలక్ష్మీ పథకంలో మహిళలకు నెలకు రూ. 2500, గ్యాస్ ధర రూ. 500, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో ప్రయాణించేందుకు మహిళలకు ఉచితంగా బస్ ప్రయాణ సౌకర్యం, ఉచితంగా 200 యూనిట్లు విద్యుత్, నియో జ క వ ర్గం లో అర్హులైనవారందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య శ్రీతో పదిలక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందజేస్తామని వివ రించారు. ఆయనతో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి రాజా, చకిలం రాజేశ్వర్రావు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమే



**సూర్యాపేట, నవంబర్26(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమే అని ఎమ్మెల్సీ తకేళ్లపల్లి రవీందర్ అన్నారు. ఆదివారం అనంతారంలోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటేద్దు నర్సింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటి చేసిన దామోదర్‌రెడ్డి చేసిన పరిపాలనలో సూర్యాపేట రౌడిరాజ్యం ఏలిన రోజులు ప్రజలు ఇంకా మరిచి పోలేదన్నారు. 9సంవత్సరాల పరిపాలన రాష్ట్రంలోని రోల్డ్ మోడల్‌గా తిర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. రాష్ట్ర ప్రజలు ఓటే వేసే ముందు ఓటరులు 2014 ముందు తెలంగాణ ఎలా ఉన్నది నేడు తెలంగాణ ఉన్నదో ఇలోచించి మంచి వ్యక్తి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా గెలుస్తునం అని ఒక్క గ్లోబెల్ ప్రచారం చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారని తెలిపారు. సూర్యాపేట అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న జగదీష్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉన్నదన్నారు. 60ఏళ్లలో జరగని అభివృద్ధి 10 సంవత్సరాల కాలంలోనే మీ కళ్లముందు అభివృద్ధి చేసి చూపించారన్నారు. సూర్యాపేట ప్రజలను దశాబ్దాలుగా వేధించి మూసి మురికి నీరు కరెంట్ కోతలు, కరువు కాటకాలతో బీడు భూములుగా మరినా నియోజకవర్గ భూములను గోదావరి జలాలను తీసుకొచ్చి నేడు ప్రతి భూమి జాలు పట్టేలా నీళ్లు తెచ్చారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మది బిక్షం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సింగిల్ విండో ఛైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, జానకి రాంరెడ్డి, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి పరందములు, షేక్ మస్తాన్, దంతాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకటయ్య, విజయ్, నాగార్జున, శ్రీను, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**తుంగతుర్తి, నవంబర్26(మనం న్యూస్):** ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఉత్తరఖాండ్ ఏఐసీసీ మహిళ నాయకురాలు శివాణి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు గెలుపు కోసం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో వారి కుటుంబం ఆపార్టీ ఎమ్మెల్యేలు తప్ప ఎవ్వరూ లబ్ది పొందలేరని అన్ని స్కామ్‌లే ఉన్నాయని అభివృద్ధి శూన్యమని అన్నారు. ప్రజలాంత కాంగ్రెస్ వైపే ఉన్నారని కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం అసన్నమైందని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ యువత మహిళాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలి



**మునుగోడు నవంబర్ 26(మనం న్యూస్)** మునుగోడు మండలంలోని రావీగూడెం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే అనేక సంక్షేమ పథకాలు లభిస్తాయని అన్ని రంగాల వారికి ప్రభుత్వం కృషి చేస్తుందని అనీ కొనియాడారు. మునుగోడు నియోజకవర్గ ఇంకా మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి. నాయకులు కార్యకర్తలు కూసుకుంట్లా గెలుపు కై కృషి చేయాలని కోరారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే రోల్‌మోడల్

- హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్‌లో ఆగని చేరికలు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





**హుజూర్‌నగర్/గరిడేపల్లి,నవంబర్26,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా ఉన్నాయని మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం, కాల్వపల్లి, కట్టవారిగూడెం, మంగాపురం, కీతవారిగూడెం, తాళ్ళమల్కాపురం, రేగులగడ్డతండా, కొత్తగూడెం తండా, రంగాపురం, వెలిదండ, కోనాయిగూడెం, కుతూబ్‌షాపురం, గడ్డిపల్లి, మర్రికుంట గ్రామాల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం జరిగిన ప్రతి గ్రామంలో తండాలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయనన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన నాలుగున్నర సంవత్సరాల పాలనకాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించానన్నారు. ప్రతికార్యకర్తకు అండగా ఉంటానని పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కలిపిస్తానన్నారు. అర్హులైన వారందరికి గహాలక్ష్మీపథకం ద్వారా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందిస్తామన్నారు.బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు కాసోజు శంకరమ్మ, గరిడేపల్లి మండల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు....** హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు వారి అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన హుజూర్‌గనర్ మండలం అమరవరం గ్రామానికి చెందిన ఉప ఎంపీపీ సింగతల సైదమ్మ ఆదినారాయణరెడ్డి, గరిడేపల్లి మండలం బొలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన 20కుటుంబాలు, నేరేడుచర్ల పట్టణం విద్యనగర్ కాలనీకి చెందిన 10కుటుంబాలు, మేళ్ళచెర్వు మండలం యతిరాజాపురం గ్రామానికి చెందిన 10కుటుంబాలు, గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు, మఠంపల్లి మండలం మచ్యాతండాకు చెందిన విద్యార్థిసంఘం నాయకులు కొండల్‌నాయక్, వారి అనుచరులు పార్టీలో చేరగా వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**జాజిరెడ్డిగూడెం, నవంబర్26 (మనం న్యూస్):** రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తుంగతుర్తి బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ రహదారులు బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తే స్థానిక ఎమ్మెల్యే నేను పోయించినాని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీని ఓడించాలని కోరారు. అర్వపల్లి దేవాలయానికి 36 రాతి స్తంభాలు దానం చేస్తే కనీసం బ్రహ్మోత్సవాల సమయంలో దాతగా గుర్తించని పరిస్థితి నెలకొందని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కూర శంకర్, నల్లు దుష్యంత్‌రెడ్డి, దండ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగిళ్ల శంకర్, కీర్తి వెంకటేశ్వర్లు, నల్లగుంట్ల నరేష్, జిన్నె అశ్విన్, జనార్ధన్, సత్తయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మందుల సామేల్‌కే ఎమ్మార్పీఎస్ మద్దతు



**నాగారం, నవంబర్26(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలుకు ఎమ్మార్పీఎస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్నమాదిగ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని దళితులు స్థానిక నాయకుని గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పరాయి వ్యక్తుల పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం బ్రస్టు పట్టిందన్నారు. విద్యార్దులు, ఉపాధ్యాయులు వేధావులు అన్ని వర్గాల ప్రజలు ఆలోచించి చెయ్యి గుర్తుపై ఓటు వేసి సామేల్‌ని 50000మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, వంగూరి దామోదర్, చింతకుంట్ల నరేంద్ర, బొట్టు సురేష్, పాపయ్య, అంజయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధావుడు కేసీఆర్

- కిశోర్ అన్న గెలుపుతోనే దళితుల అభివృద్ధి
- నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- నియోజకవర్గం దళిత సామాజిక వర్గం నాయకుల పిలుపు



**తుంగతుర్తి, నవంబర్26(మనం న్యూస్):** వందలాది సంవత్సరాలుగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అణిచివేయబడ్డ దళితుల సామాజిక వర్గ వెనుకబాటు తనాన్ని తొలగించాలని ఎంతో మేధో మధనంతో ఆలోచించి దళితుల ఆర్థిక స్వావలంబనకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టిన దళితుల దళితుల ఆత్మ బంధువు కేసీఆర్‌ని నియోజకవర్గ దళిత సామాజిక వర్గం నాయకులు ముక్తకంఠంతో నినాదించారు. ఆదివారం తుంగతుర్తి నియోజకర్గ కేంద్రంలో నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ గుడిపాటి సైదులు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి దళిత సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా దళితుల అభివృద్ధి సంక్షేమం గురించి దళితులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని దళితబంధు పథకం ద్వారా ఒక్కొక్కరికి పది లక్షల రూపాయాలు ఇస్తున్నారన్నారు. గత 9సంవత్సరాలలో దళిత విద్యార్ధులను ఉన్నత శ్రేణి విద్యావేత్తలుగా తయారు చేయుటకు అనేకమైన గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రి కళాశాలలు ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్ల బీఆర్ఎస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సైదులు, తిరుమలగిరి మున్సిపాలిటి ఛైర్మన్ పోతరాజు రజినిరాజశేఖర్, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, చిప్పలపల్లి మహేంద్రనాథ్, జడ్పీటీసీ కడియం ఇందిరా పరమేష్, ఎంపీపీలు కూరం మణివెంకన్న, దర్శనాల అంజయ్య, గంట లక్ష్మి, గంట శంకర్, ఎర్ర యాదగిరి, కందుకూరి ప్రవీణ్, పంది యుగేందర్, రాంపాక నాగయ్య, చెరుకు సృజనపరమేష్, బాబు, గణేష్, సృజన్, సైదులు, రవికుమార్, నాగయ్య, యాదగిరి, అంజయ్య, అర్వపల్లి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను పార్టీని గెలిపించాలని కోమటిరెడ్డి లక్ష్మి ఇంటింటికి ప్రచారం

**మర్రిగూడ,(నవంబర్ 26), మనం న్యూస్:** మండలంలోని రాజుపేట తండా, తనేదారి పల్లి చర్లగూడెం, వెంకెపల్లి, వెంకెపెల్లి తండా గ్రామాలలో కాంగ్రెస్ మునుగోడు ఎంఎల్ఏ అభ్యర్థి కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లను ఓటర్లకు వివరించారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి గెలుపు కోదాడ అభివృద్ధికి మరో మలుపు

**- గతంలో కోదాడ అభివృద్ధికి ఆమె చేసిన సేవలు అద్వితీయం:ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు**



**కోదాడ,నవంబర్ 26(మనం న్యూస్):** కోదాడలో కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి సంఘీభావం తెలియజేసిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఏపీ అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు. కోదాడలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలి అంటే కోదాడ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి,నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిని గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందని సాగునీటివి వినియోగ దారుల సంఘాల సమాఖ్య ఏపీ అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ కి చెందిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాజీ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ని తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని కాంక్షిస్తూ హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి పేరు మీద నిర్వహించిన అనంతరం కోదాడ నియోజకవర్గం మోతే మండలం లాల్ తండా గ్రామానికి ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ను స్వయంగా కలిసి రైతు కండవాను వేసి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ మాజీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మాజీ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి హయాంలో కోదాడ నియోజకవర్గంలోని అరు మండలాలు,కోదాడ పట్టణంలో అన్ని రంగాల్లో సామాజిక అభివృద్ధి జరిగిందని కొనియాడారు. ఈనెల 30 న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ అసెంబ్లీ నుంచి నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి వారి ఆలయానికి వచ్చి ఆశీస్సులు తీసుకోవాల్సిందిగా నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులు ఇద్దరికి ఆళ్ళ విజ్ఞప్తి చేయగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జిల్లా తెలుగు రైతు నాయకులు వెనిగళ్ళ జ్ఞాన శేఖర్,ఆలపాటి రవి కిషోర్,కోదాడ టౌన్ కాంగ్రెస్ బీసీ సెల్ ప్రెసిడెంట్ లిక్కి మోహన్ రావు,మోతే మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి,మండల టిడిపి నాయకులు దోసపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడే నాయకున్ని అసెంబ్లీకి పంపించండి

**- మిర్యాలగూడ సిపిఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**





**అడవిదేవులపల్లి, నవంబర్ 26(మనం న్యూస్):** చట్టసభల్లో ప్రజల కోసం పోరాడే నాయకున్ని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని మిర్యాలగూడ సిపిఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని నడిగడ్డ, నల్లమిట్ట తండా, సారగూడెం, బంగారు కొండ తండా, కాలువ కట్ట గ్రామాల్లో ప్రచార నిర్వహించారు. ప్రతి గ్రామంలో తండాల్లోమంగళ హారతులతో మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని ప్రజలను కోరారు. మిర్యాలగూడ నియోజవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తరపున పారిశ్రామికవేత్తలు పోటీలో ఉన్నా రు వారిని గెలిపిస్తే కాంట్రాక్టర్ల కోసం పనిచేస్తారని తాను గెలిస్తే అట్టడుగు వర్గాల వారి కోసం పనిచేస్తను అని హామీయిచ్చారు. తను జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతకు కృషి చేశానని తెలిపారు. అడవిదేవులపల్లి మండల ఏర్పాటుకు ప్రజలతో కలిసి పోరాడి సాధించాం అనిఅన్నారు. పేదల కోసం, దళిత గిరిజనుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం,విద్యార్థి యువజన హక్కుల కోసం, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వేతనాలు పెంపు కోసం గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంపు కోసం, కార్మిక కర్షక వర్గాల వారికోసం, వారి హక్కుల కోసం ఎర్ర జెండా నిరంతరం పోరాడుతుందని అన్నారు. బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఏనాడు పేదల కోసం పోరాడ లేదన్నారు. గత ఎన్నికల్లో కేసరిచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు కాలేదు అన్నారు. ఈనెల 30న జరిగేఎన్నికల్లోసుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ కార్యదర్శి శ్రీరాములు నాయక్, మండల కార్యదర్శి జరంగ సైదులు, కుర్ర సైదా నాయక్, సీనేని రాంబాబు, రామాంజి, శివ నాయక్, అవుతల శ్రీను, అమ్మ రోజు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల ప్రచార జోరులో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

**- కాంగ్రెస్ వస్తే స్కాములు,దోపిడీ, దౌర్జన్యాలు, కబ్జాలు,గుండాయిజం వస్తుంది:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.**





**కోదాడ,నవంబర్ 26(మనం న్యూస్)** కాంగ్రెస్ వస్తే స్కాములు,దోపిడీ, దౌర్జన్యాలు, కబ్జాలు, గుండాయిజం వస్తుంది:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు రాజకీయాలకు అతీతంగా బీఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని తెలంగాణ ప్రజలు అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నా రని సంక్షేమ విషయంలో అధినేత కెసిఆర్ రాజీపడే ప్రసక్తి లేదని పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, ఐదు సంవత్సరాల నుండి అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడుతూ కష్టనష్టాల్లో నియోజకవర్గానికి తోడుగా ఉంటున్నానని అన్నారు.. నియోజకవర్గం మనకు శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ నాకు రెండోవసారి అవకాశం ఇచ్చినందున మీరందరూ నన్ను ఆశీర్వదించి మరొకసారి నవంబర్ 30 న కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, కోదాడ మాజీ టిఆర్ఎస్ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి,వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్,టౌన్ పట్టా అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,పట్టణ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న టిఆర్ఎస్ పార్టీ ప్రచారం



**నాగార్జునసాగర్ నవంబర్ 26 మనం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడువు సమీపిస్తుండటంతో నాగార్జునసాగర్ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, నూతన ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి జనంతో మమేకమై ప్రచార కార్యాచరణలో వేగాన్ని పెంచారు. ఈ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మ రెడ్డి, చైర్పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్ వీరందరూ కలిసి ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గం లో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధే ప్రధానాస్త్రాలుగా చేసుకుని తనదైన శైలిలో ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. అయితే ప్రధానంగా ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచారం సాగిస్తూ నూతనోత్సహం తో అడుగులు వేస్తోంది. అదేవిధంగా నమూనా ఈవీఎం తో నిరక్షరాస్యులకు, కొత్త ఓటర్లకు ఒక అవగాహన కల్పిస్తూ ఈవీఎం ద్వారా ఓటు ఏ విధంగా వేయాలో ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ మంగతా నాయక్, ఉద్యమకారుడు నందికొండ మధు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు ఈవీఎంపై చేయి గుర్తు చూపిస్తూ ప్రచారం



**కోదాడ,నవంబర్ 26(మనం న్యూస్):** గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గడప గడపకు తిరుగుతూ ఈవీఎం ప్యాడ్ నమూనాను చూపిస్తూ ప్రచారం చేస్తు హస్తం గుర్తుకు ఓటు వేయాలని నమూనా బ్యాలెట్ లో మొదటి గుర్తు హస్తం గుర్తు అని చూపిస్తూ ఓటర్లకు తెలియజేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ తుమాటి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని దిమా వ్యక్తం చేశారు. కోదాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేయి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులి శ్రీను,ఇర్ల నరోత్తంరెడ్డి,తుమాటి నాగిరెడ్డి,కె నాగరాజు,ఎండి హసన్ అలీ,కే సైదులు,వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి,ఇర్ల వెంకటనర్సిరెడ్డి,సిద్దు,నాగరాజు,గాంధీ, రవి,యూసఫ్ పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపీనాయక్**



**బీబీనగర్: నవంబర్26, (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపీనాయక్ అన్నారు. ఆదివారం రామునిగుండ్లతండా గ్రామ పంచాయతీ పరిధిలోని గోపగానితండా, గన్నెగానితండా, కొక్యతండాలలో కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన తండాలను పేరుకే గ్రామ పంచాయతీలుగా మార్చారు తప్ప అభివృద్ధి ఏ మాత్రం లేదు. కనీసం పరిపాలన చేసే సొంత గ్రామ పంచాయతీ భవనాలను ఏర్పాటు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ హయాంలోనే తండాల అభివృద్ధి జరిగింది, ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయి. ఈ పదేళ్లలో హామీలు తప్ప కనీసం గిరిజనుల సంక్షేమానికి జరిగింది ఏముందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా తండాల పార్టీ గ్రామ పంచాయతీల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మునుగోడు నవంబర్ 26(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని చౌరస్తాలో ఆదివారం రోజున భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అంద రికీ సమాన హక్కులు, సమాన అవకాశాలనే సిద్ధాంతంతో ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్,బెల్లపు శివయ్య, పెరుమాళ్ల రామలింగయ్య,ముచ్చపోతుల శ్రీకాంత్, పెరుమాళ్ల ప్రణయ్ కుమార్,రెడ్డిమళ్ళ వెంకట్,కట్ట నర్సింహ,గోలి రాములు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మర్రిగూడ, (నవంబర్ 26),మనం న్యూస్:** మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన గోల్కొండ ముత్తమ్మ శనివారం రోజు అనారోగ్యం తో మృతి చెందింది . ఈ విషయం తెలుసుకున్న సిరిప్రగడ ఆనంద్ రావు,చిట్యాల యాదగిరి రెడ్డి శివన్నగూడ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారి కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల సుభాష్ రెడ్డి, కె.వెంకటేష్, మునగాల వెంకట్ రెడ్డి, కాటం నవీన్ గౌడ్ ,చిట్యాల సురేందర్ రెడ్డి,గుర్రం నర్సింహా, ఐతరాజు శ్రీను, లింగస్వామి, మహేష్, శేఖర్ రెడ్డి, కొంపల్లి వెంకటయ్య, జిల్లా నర్సింహా, మనే రాములు, గణేష్, కుమార్, సైదులు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి ప్రజల బ్రహ్మరథం



**గుండాల, నవంబర్, 26, 11, 2023 మనం న్యూస్:** గుండాల, ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు ఆదివారం రోజున మండలంలోని కొత్తపెల్లి వస్తా కొండూర్ పెద్ద పడిశాల వంగాల అంబాల తురకల షాపురం పాచిల్లా గుండాల గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి జేజేలు పలుకుతున్నారని తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ భారతదేశంలోనే ప్రాధాన్యత గల రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఎదిగేలా చేశారని అన్నారు రైతాంగానికి 24 గంటలు ఉచిత కరెంటు సాగునీరు రైతుబంధు రైతు బీమా తో రైతులను రాజులు చేసిన వ్యక్తి కెసిఆర్ అని చెప్పారు నేత గీత వితంతువు వికలాంగులకు పింఛన్లు అందిస్తూ వారి కంటిలో వెలుగు నింపిన వ్యక్తి కేసీఆర్ అన్నారు సబ్బండ వర్గాల ప్రజల అభ్యున్నత తన ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తూ ఉన్నారని అన్నారు ప్రభుత్వ అండదండలతో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి పరుచుకున్నామని రాబోయే ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్రెడ్డి ని ఓట్లు వేసి గెలిపించుకొని మరింత అభివృద్ధి పరచుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ గడ్డమీద పండరి మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్ గోల్కొండ రాములు పురుగుల మల్లేష్ కాసం నగేష్ నవీన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మండలం నోముల భగత్ గెలుపుకై ఇంటింటి ప్రచారం



**త్రిపురారం, నవంబర్ 26 మనం న్యూస్:** నాగార్జునసాగర్ టిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆదివారం వస్త్రం తండ గ్రామపం చాయతీ పరిధిలోని గుడి తండా, లక్పతి తండా గ్రామాల లో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ మరల అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బాలు నాయక్, బాలాజీ నాయక్, దీప్లా నాయక్, రాగ్య నాయక్, భాస్కర్ నాయక్ ,సతీష్ నాయక్, రమేష్ నాయక్, లచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం



**త్రిపురారం నవంబర్26మనం న్యూస్:** మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో నేడు నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగం పరిషత్ లో ఆమోదించే 74 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రతిజ్ఞా చేస్తున్న ఆఫీస్ సూపరింటెండెంట్ సత్య ప్రభ,మాటూర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ అవినాష్,టైపిస్ట్ అరిఫా, జూనియర్ అసిస్టెంట్ మాధవి, కంప్యూటర్ ఆపరేటర్ కలకొండ శివ పాల్గొన్నారు.

# చిరుమర్తి గెలుపు కొరకు గుత్తా అమిత్‌రెడ్డి పిలుపు

**చిట్యాల, నవంబర్ 26(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మరియు ప్రస్తుత నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు ఉరుమడ్ల గ్రామ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చెయ్యడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపుతోనే నకిరేకల్ నియోజకవర్గం మరింత ప్రగతి సాధిస్తుందని గుత్తా అమిత్ రెడ్డి పిలుపు మేరకు గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఉరుమడ్ల గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి తెలియపరుస్తూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఉరుమడ్ల గ్రామానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన నిధులతో గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకొని సీసీ రోడ్లు, డ్రైనేజీ, పిల్లాయిపల్లి కాలువ నుండి గ్రామానికి చెరువులు నింపడం, ఉరుమడ్ల గ్రామానికి లింకు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కి చేదోడు వాదోడుగా ఉంటూ ఈ గ్రామ అభివృద్ధిలో ఎంతో కృషి చేశారని మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి గౌడ్ మలిదశ తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు మరియు గ్రామ పెద్దలు తెలియజేశారు. బిఆర్ఎస్



పాలనలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం కల్పించిందని అన్నారు. గడిచిన 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యత ఇస్తూ పాలన చేయడం వలన రాష్ట్రం నేడు సుభిక్షంగా ఉన్నదని తెలిపారు. పేద ప్రజలకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా ఎంతో ఆర్థికంగా ఉపశమనం పొందుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతు బంధు రైతు భీమా వంటి పథకాలతో సాగును పండగల మార్చారన్నారు. సీఎం కేసీఆర్ అన్ని సామాజిక వర్గ ప్రజల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటికి అందిస్తున్నారని తెలియజేశారు. ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3000 రూపాయలు ప్రతి నెల వారి ఖాతాలో జమ చేయబడతాయని తెలియజేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా కార్యక్రమాన్ని కూడా ఎన్నికల తర్వాత ప్రారంభిస్తామని తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీలు పబ్బం గడుపుకొని పోయేందుకు వచ్చారని అలాంటి వాళ్లను నమ్మి ఓటేస్తే నకిరేకల్ ప్రజల పరిస్థితి అదో గతే అవుతుందని అన్నారు మన మధ్యన ఉండే నాయకుడు చిరుమర్తి లింగయ్య అని అలాంటి వాళ్లకు మరోసారి గెలిపించండి మరింత అభివృద్ధి జరుగుతుందని అవకాశం ఇవ్వాలన్నారు ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ కు మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రజలు చిరుమర్తి లింగయ్య గారి కారు గుర్తుకే మా ఓటు వేస్తామని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్నపాల శ్రీను, గుత్తా యువసేన కార్యదర్శి ఉయ్యాల నరేష్, రూపాని భిక్షం, రూపని యాదయ్య, దుబ్బ గోపాల్, మందుగల కుమార్, బోయ స్వామి, మద్రి యాదయ్య, రొయ్య వెంకయ్య, పల్లపు రామకృష్ణ, పల్లపు లక్ష్మీనరసింహ, వెంకటేష్ , వసుకుల స్వామి, రూపని నరసింహ, నడింపల్లి గోపాలు, మద్రి అశోక్, పల్లపు శివశంకర్ నరసింహ, వెంకటేష్, మధు, మల్లేష్, గోపాల్ రమేష్ శ్రీను శ్రీశైలం ఎల్లయ్య యాదయ్య నరేష్ మహేష్, పాకాల బచ్చయ్య, అనంతుల శంకరయ్, యాదయ్య, గుత్తా యువసేన నాయకులు, టిఆర్ఎస్ యూత్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు తదిరులు పాల్గొన్నారు.

## నా రాజీనామతోనే మునుగోడు అభివృద్ధి




**మునుగోడు నవంబర్ 26 (మనం న్యూస్)** మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం రోజు న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్త లు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలతో, డబ్బు సప్పులతో, మహిళలు కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ కు ప్రతి ఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. నా రాజీనామా తోనే నియోజకవర్గ ప్రభుత్వం దిగి వచ్చింది అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు. తెలంగాణలో కేసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, టిపిసిసి జనరల్ సెక్రెటరీ పున్నకైలాస్ నేతా, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి నారబోయిన రవి స్వరూప ముదిరాజ్, మండలాధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జాజుల అంజయ్యా గౌడ్, సర్పంచ్ తాటికొండ సైదులు, జాల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి, పూరి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నల్గొండ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించాలి

**నల్గొండ నవంబర్ 26 (మనం న్యూస్):** నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి పబ్బు వీరస్వామి కోరారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలిపించాలని ఆదివారం



పట్టణంలోని భాస్కర్ టాకీస్ సెంటర్లో గల కార్మికుల అడ్డాలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్.కె మదర్, అశోక్, రేవల్లి యాదయ్య,ఎండీ సైదులు మైసయ్య సైదులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే వ్యవసాయ అభివృద్ధి..!

### – బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు

**మిర్యాలగూడ నవంబర్ 26 (మనం న్యూస్) :** ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో పార్టీని స్థాపించి, అనంతరం అధికారం చేపట్టిన సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి సాధించిందని మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం హట్య తండా, కేశ్య తండా, చింతపల్లి, వాల్య తండా, బొట్య నాయక్ తండా, కేశవ నగర్, వెంకటాద్రిపాలెం, దుర్గానగర్ ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేశాక పల్లెల్లో తాగునీరు, విద్యుత్ సదుపాయం, గిరిజన తండాలను జీపీలుగా మార్చి అభివృద్ధి చేశామన్నారు. అన్నదాతలకు రైతుబంధు స్కీం ద్వారా పంటలకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు దిగుబడి చేసిన ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోనే మిర్యాలగూడ ప్రాంతం వరి దిగుబడికి, విక్రయాలకు కేరాఫ్



గా నిలిచిందన్నారు. విజన్ లేని పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు భవిష్యత్తు లేకుండా నష్టపోయే ప్రమాదముందన్నారు. తెలంగాణ ప్రజల కోసం కొట్లాడిన పార్టీ ఏదో గడచిన పదేళ్లుగా అభివృద్ధి చేసింది గుర్తుకు తెచ్చుకొని కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మండల అధ్యక్షులు సైదులు యాదవ్, ఏడు కొండలు, బారెడ్డి అశోక్ రెడ్డి, బాణావత్ లలిత సక్రు తదితరులున్నారు.

## టార్చ్ లైట్ గుర్తుకు ఓటేసి ధర్మ సమాజ్ పార్టీని గెలిపించాలి

### – ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకురాలు మామిడి సత్యవతి

**హలియా నవంబర్ 26 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో గడప గడపకు ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించడం ఈ సందర్భంగా లిధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకురాలు మామిడిలి లిసత్యవతిలి మాట్లాడుతూ– ఈ ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగన్ గారి టార్చ్ లైట్ గుర్తు పైన ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో



మండల నాయకురాలు తలారి అరుణ మండల కన్వీనర్ రవి కో–కన్వీనర్ శివ (రాము) బిసి రజక సంఘం లింగయ్య, కమిటీ సభ్యులు వంశీ సుభాష్ శివ శంకర్ మధు పాల్గొన్నారు.

# ఆలేరులో బీసీ బిడ్డ బీర్ల ఐలయ్యను గెలిపించండి

**– బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్**

**యాదగిరిగుట్ట, నవంబర్ 26 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో బీసీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను అసెంబ్లీకి పంపించాలని, బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీలు 90 శాతం ఉన్నారని ఐదు శాతం ఉన్న రెడ్లకు ఎలా ఓట్లు వేస్తారని, బలహీనవర్గాల అభ్యర్థి అయిన బీర్ల ఐలయ్యకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ గురించి అసెంబ్లీలో పోరాటం చేసే వ్యక్తి కావాలా, బానిసలా ఉండే వ్యక్తి కావాలా ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. 10 సంవత్సరాలలో ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎన్నో భూ కబ్జాలకు పాల్పడ్డారని, అభివృద్ధిలో వ్యాపారస్తులు



ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాకపోవడం, బానిసగా మారిందని అన్నారు. ఆలేరు పోరాటాల గడ్డ అని అన్నారు. గొంగిడి సునీత గెలిస్తే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, బీర్ల ఐలయ్య గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో బీసీలంతా ఏకమై బిసి ఎమ్మెల్యేలను గెలిపించుకుంటేనే బీసీ ఎమ్మెల్యేలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. జిల్లాలో ఒకే ఒక్క బీసీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని ఆలేరులో బీసీని గెలిపించకు లేకపోతే బీసీలకు సీట్లు ఇవ్వడం దండగ అని పార్టీలు భావిస్తాయని అందుకే బీసీని గెలిపించుకొని బీసీల సత్తా ఏంటో పార్టీలకు నిరూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యామ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పేరాల రాములు, బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు గుండు జ్యోతి, ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు నరసింహ నాయక్,రాష్ట్ర కార్యదర్శి పానుగంటి విజయ్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేంధర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ ముకర్ల మల్లేష్ యాదవ్,బీసీ సంక్షేమ సంఘం టౌన్ అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బొజ్జ సాంబేష్,బీసీ నాయకులు , గుండ్లపల్లి భరత్ గౌడ్, బంధారపు బిక్షపతి గౌడ్, కీసరి బాలరాజు గౌడ్,గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాస్కరరావుతోనే మిర్యాలగూడ అభివృద్ధి సాధ్యం..!

**మిర్యాలగూడ నవంబర్ 26 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ తీసుకునే కీలక నిర్ణయాల్లో భాగస్వామి సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ప్రజా సంక్షేమం కోరుకునే బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావుతోనే మిర్యాలగూడ నియోజకవర్గ



సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా నేతలు చాంద్ పాషా, చిమట పద్మ మదార్, బత్తుల వీరస్వామి, ఎం.డి హబీబ్, షేక్ ఖలీల్, మౌజం అలీ, షేక్ జాని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం 31వ వార్డు బంగారుగడ్డలో, మిర్యాలగూడ మండలం అవంతీపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు ను అత్యధిక మెజారిటీతో అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకన్న, పద్మయ్య, కుర్ర వెంకన్న, నాగయ్య, విజయ్, వెంకన్న ఉన్నారు.

# గడపగడపకి బీఅర్ఎస్ ప్రచారం



హాలియా , **నవంబర్ 26 (మనం న్యూస్)** కేంద్రంలో 4,5,6 వార్డులలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నల్లగొండ సుధాకర్ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డిలి గారి ఆధ్వర్యంలో గడప గడపకి ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నాగార్జున సాగర్ బీఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ గారి సతీమణి నోముల భవాని గారులి లిబీ అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్‌లి గారి గెలుపు కోసం వారి సతీమణి లినోముల భవానిలి గడపగడప కార్యక్రమంలో భాగంగా వార్డులలో ఘనంగా స్వాగతం పలుకుతున్న కాలనీ ప్రజలు గడప గడపకి ప్రచారంలో భాగంగా %దీ=ా% ప్రభుత్వం సీఎం కెసిఆర్ గారితోనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు .నాగార్జున సాగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి కొనసాగాలని అంటే ప్రజల మధ్యలో ఉండే నాయకుడు లినాగార్జున బీ అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్‌లి గారిని భారీ మెజార్టీ తో గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నల్లగొండ సుధాకర్, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్,4,5,6, వార్డు ఇంచార్జి లు వార్డుల అధ్యక్షులు మహిళల అధ్యక్షురాలు వివిధ హెూదాలో ఉన్న నాయకులు వార్డు ప్రజలు మహిళలు,తదితరులు పాల్గొన్నా,రు

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వినికిడి పరీక్షలు




**నల్గొండ నవంబర్ 26( మనం న్యూస్)** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 ఈ అద్వర్యములో నల్లగొండ పట్టణములోని 14 క్లబ్ల సంయుక్తముగ కిమ్స్ హస్పిటల్ వారి ఈ ఎన్‌టి టీమ్ సహకారముతో ఉచిత వినికిడి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది .ఈ సందర్భముగ సుమారు 100 మందికి పరీక్షలు నిర్వహించి అందులో సుమారు 15 మంది పిల్లలకు కోటి రూపాయలకు సంబందించిన శస్త్రచికిత్స చేయుటకు కిమ్స్ హస్పిటల్ ముందుకు రావడంజరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిదిగ లయన్ జగిని భీమయ్య గ్యాట్ ఏరియా లీడర్.సతీష్‌కుమార్ కోడె.గట్టుపల్లిఅశోక్ రెడ్డి.కే.వి. ప్రసాదు. జెల్లా దశరథ.యల్.వి.కుమార్.మందడి నర్సిరెడ్డి. సత్యనారాయణ విరవల్లి.ప్రభాకర్‌రెడ్డి ఉరకొండ.గట్టుపల్లి రవిందర్‌రెడ్డి వివిద క్లబ్‌ల అద్యక్షులు కార్యదర్సులుఅర్థిక కార్యదర్సులు మరియు కీమ్స్ హస్పిటల్ డాక్టర్ జగిని జనార్ధన్. డాక్టర్ శివప్రసాద్‌తో పాటు వారి బృందము మరియు నల్లగొండ పట్టణంలోని వివిద క్లబ్‌ల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

**మునుగోడు నవంబర్ 26(మనం న్యూస్)** మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ యువజన నాయకులు బూత్ ఇన్చార్జిలు ఆదివారం రోజున బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల



ప్రభాకర్ రెడ్డి సమక్షంలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు. బోడిశ వెంకన్న, అన్నం నాగరాజు, మాలిగ శివ, మాలిగ నవీన్, మాలిగ లింగస్వామి, మాలిగ అంజయ్య, మందుల ఉపేందర్, ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మండల ఉపాధ్యక్షులు మందుల సత్యం, సర్పంచ్ వల్లూరు పద్మా లింగయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బోడిశ లింగయ్య, మందుల శంకర్, మందుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారంలో సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి



**మాడుగులపల్లి నవంబర్ 26(మనం న్యూస్)** మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం పరిధి కుక్కడం గ్రామంలో అలుగుబెల్లి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మిర్యాలగూడ అభివృద్ధి ప్రదాత భాస్కర రావు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో భాస్కర రావును గెలిపించి మిర్యాలగూడ గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలని... బి ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ఓటర్లకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మిర్యాలగూడనియోజక అభివృద్ధి అధిక నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశారని భాస్కర్ రావు హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలందరికి గులాబీ రంగు జెండా అండగాఉంటుందని అందరూ ఈ నెల 30 న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి మిర్యాలగూడనియోజక వర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కు ముఖ్యమంత్రి గా కేసీఅర్ కు మూడవసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అలుగుబెల్లిలి గోవిందరెడ్డి మాజీ ఎంపిటిసి పుట్ట పద్మ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యయలో పాల్గొన్నారు.

# వెంకటేశ్వరనగర్ (మాల్)లో ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం



**చింతపల్లి నవంబర్26(మనం న్యూస్):** సిపిఐ, తెదేపా బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లో బూతులో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో ఈసారి కెసిఆర్ కు ఓటు వేస్తే గ్రామాలలో ఉండే భూములన్నీ కబ్జాలు చేసి ప్రజలను అయోమయ స్థితిలో తీసుకెళ్లే ప్రయత్నం ఉంటుందన్నారు. కుటుంబ పరిపాలనకు చరమగీతం వాడాల్సిన సమయం ఆసన్నమైందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో కేవలం అధికార పార్టీ వారికే సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని ఎద్దేవా చేశారు. నేనావత్ బాలునాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించి రామరాజ్యం తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తే ప్రస్తుతం బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, మాజీ ఎంపిటీసీ సభ్యులు మాజహర్ అలిబెగ్, ఊరే లక్ష్మణ్, జగదీష్, కొండూరు రాజేష్, బెదరకొట భాస్కర్, కడారి జంగయ్య, అల్వాల జంగయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముడిగ మల్లేష్ యాదవ్, మద్దెల కృష్ణ, ఎండి. రషీద్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడకండి శివ, పాల్గొన్నారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**మర్రిగూడ, (నవంబర్ 26),మనం న్యూస్** :మర్రిగూడ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం ను మాల మహానాడు మర్రిగూడ మండల అధ్యక్షులు నాగిళ్ల మారయ్య ఆధ్వర్యంలో ఎ.ˊ ం న ం గా నిర్వహించారు. నాగిళ్ల మారయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల



బ్రతుకులు మారలేదని,బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధం వల్ల మనం మంచి నాయకున్ని ఎంచుకునే అవకాశం ఉన్న మన ఓటుని అమ్ముకొని ఓటు విలువ తెలియ కుండా వ్యవహరిస్తున్నరన్నారు.ఈ కార్యక్రమంలో వల్లపు కేశవ గౌడ్, రాజేందర్ నాయక్, ఆవుల ప్రకాష్, అభి సందేశ్, అజయ్ శివరాజ్ శివ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల అభివృద్ధికై మరోమారు బీఆర్ఎస్‌ని గెలిపించాలి: సర్పంచ్ మజ్జిగ పద్మ



.వేములపల్లి నవంబర్ 26( మనం న్యూస్): సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం మరో మారు బీఆర్ఎస్ పార్టీకి మరో మారు ఓటు వేసే గెలిపించాలని సర్పంచ్ మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి ఓటర్లనుకోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గ అభ్యర్థిఎమ్మెల్యే భాస్కరరావు గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పాలనలో రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో పాటు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసి రైతు బాంధవుడిగా కెసిఆర్ నిలిచారన్నారు. మహిళలకు సైతం పెద్దపీట వేశారని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలతోపాటు ఆరోగ్య రంగానికి విశేష కృషి చేసిన ఘనత కెసిఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. మరో మారు టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు మజ్జిగకు సుధాకర్ రెడ్డి, రేగురి రాము, నక్క నాగేష్, కాట్రగట్ట రాజగోపాల్ రావు, పెదమామ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పీజీ సీట్లు స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ



నల్గొండ నవంబర్ 26 (మనం న్యూస్): 2023-2024 విద్యా సంవత్సరానికి మిగిలిన పీజీ సీట్లు స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేస్తున్నాము ఎంఎస్‌సి మాథ్స్,ఫిజిక్స్, బోటనీ, జువాలజీ & ఎంఎ పొలిటికల్ సైన్స్, తెలుగు కోర్సులలో సీట్లు కలవు డిగ్రీ /బి.టెక్ లో 50% మర్క్స్ కలిగిన వారు కళాశాల అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య యాదవ్‌ని సంప్రదించగలరు వివరాలకు 9989140721, 7702289110.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం



వలిగొండ, నవంబర్ 26 (మనం న్యూస్) : అరూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గంగాపురం లో అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఆదివారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటు వేసి అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరడం జరిగింది. గత పది సంవత్సరాలుగా పేద ప్రజలకు ఇల్లు కట్టించని ప్రభుత్వాన్ని గద్దె దించాలని చెప్పడం జరిగింది. ఇప్పటివరకు పూర్తిగా రుణమాఫీ చేయని ప్రభుత్వాన్ని సాగనంపాలని అన్నారు. దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని చెప్పి మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని నాయకులు కోరారు.కాంగ్రెస్ పార్టీ అనిల్ కుమార్ రెడ్డి గెలిచిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మండల నాయకులు తుమ్మల శ్రీనివాస్, కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ చమ్మయ, మాజీ ఎంపిటిసి చంద్రయ్య, దామెర అంజయ్య, చారి, పలేపాక నరసింహ, సిపిఐ నాయకులు బుర్ర మల్లేశం, సాయికుమార్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భువనగిరిలో ప్రియాంక గాంధీ రోడ్ షో

భువనగిరి ప్రతినిధి, నవంబర్ 26 (మనం న్యూస్): భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ భువనగిరిలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఉదయం 10:30 నిమిషాలకు భువనగిరి పట్టణంలోని డాల్ఫిన్ హోటల్ నుండి ప్రారంభం కానున్న రోడ్ షో అక్కడి నుండి వినాయక చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి అక్కడ నిర్వహించే కార్నర్ మీటింగ్లో ప్రియాంక గాంధీ ప్రసంగించనున్నారు. ఈ రోడ్ షోకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అనిల్ కుమార్ రెడ్డి కోరారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి,సీఎం కేసీఆర్ అహంకారానికి మధ్య జరిగే ఎన్నికలు ఇవి

### - టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం



**నల్గొండ నవంబర్ 26 (మనం ప్రతినిధి )**
తెలంగాణ ఆత్మగౌరవం, సీఎం కేసీఆర్ అహంకారానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ఈసారి కెసిఆర్ ను ఓడించి ఫామ్ హౌస్ కి పరిమితం చేయాలని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. నేడు నల్గొండ జిల్లా కేంద్రంలో చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన పది ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కర్త వ్యాలు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన ములో పాల్గొని మాట్లాడినారు.ఈ సమావేశమునకు టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు కేసీఆర్ కుటుంబ పాలనలో మగ్గిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకాలములో సాగరహారం మిలియన్ మార్చి లాంటి ఉద్యమాలను చేపట్టవద్దని నాపై ఒత్తిడి చేసినారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో 30 వేల కోట్లతో పూర్తయ్యే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యాయాని ఒక ఒక్కోటి 50 లక్షల కు పెంచి రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల ఊబిలోకి నెట్టాడు, ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా పదేళ్లుగా నిరుద్యోగుల గొ సపుచ్చుకుంటున్న డు, పేపర్ లీకేజీ పై ఒక్క మాట కూడా మాట్లాడని మంత్రి కేటీఆర్ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత జాబు క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పడం సిగ్గుచేటు. నల్గొండ జిల్లాకు సంబంధించిన ఉదయ సముద్రం ప్రాజెక్టు శ్రీశైలం సొరంగ మార్గం ప్రాజెక్టుకు 1300 వేల కోట్లకు అయిపోయే ప్రాజెక్టును పెండింగ్లో పెట్టి నల్లగొండ జిల్లాకు అన్యాయం చేశారని ఆరోపించారు. ధరణి, రైతుబంధు 24 గంటల కరెంటు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రద్దు చేస్తుందని కెసిఆర్ అనడం సిగ్గుచేటు, అన్ని అబద్ధాలు చెప్తున్నాడు అందులో ఉన్న లోపాలను సవరించి కొత్త ప్రభుత్వము కొనసాగి స్తుంది ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించటానికి టీజేఎస్ పార్టీ కాంగ్రెస్కు మద్దతు తెలుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శనం నరసింహ, ఎం సంతోష్ రెడ్డి, ఎల్ మధు, సుంకిరెడ్డి నారాయణరెడ్డి ఎం గో నారెడ్డి, ధీరవత్ వీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**వలిగొండ, నవంబర్ 26 (మనం న్యూస్):** వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో ఆదివారం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కలుకూరి రాములు, రజక సంఘం సీనియర్ నాయకులు కల్కూరి శంకరయ్య, శ్రీను, బాల్రాజ్, మహేష్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రజక సంఘం కులస్తులు భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసల అన్న మేరీ, మార్కెట్ చైర్మన్ పైల రాజా వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, నాయకులు కిరణ్ రెడ్డి, మత్స్యశాఖ చైర్మన్ చెవ్వ వెంకటేష్, యాదగిరి పాపయ్య, సుధాకర్, యాదగిరి, నరేష్, రజక సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## వలిగొండలో పైళ్ళకు మద్దతుగా బేడ బుడగ జంగాల ఆత్మీయ సమ్మేళనం




**వలిగొండ, నవంబర్ 26 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం బేడ బుడగ జంగాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా వలిగొండ బేడ బుడగల సంఘం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆయన గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేస్తామని ఎమ్మెల్యే సమక్షంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పైల రాజా వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్, సింగిల్ విండో చైర్మన్ సురుకంటి వెంకట్ రెడ్డి, నాయకులు ఐటి పాముల రవీంద్ర, రత్నయ్య, ఐటిపాముల సత్యనారాయణ, కళ్లెం మారయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం:రావుల శ్రీనివాస్‌రెడ్డి



**నల్గొండ నవంబర్ 26 (మనం న్యూస్):** నల్లగొండ అభివృద్ధి బి.ఆర్.ఎస్.తోనే సాధ్యమని ఇప్పటికే 13 రకాలుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బి.ఆర్.ఎస్. నాయకుడు మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నల్లగొండ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డికీ మద్దతుగా ఆదివారం నాడు నల్లగొండ పట్టణంలోని తిరుమల నగర్, కాకతీయ నగర్ . వెంకటేశ్వర కాలనీ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదు సంవత్సరా లుగా నల్లగొండ ప్రజలందరికి అందుబాటు లో ఉంటూ ఎప్పుడు నియోజకవర్గం అభివృద్ధి గురించి ఆలోచించే భూపాల్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. నల్గొండ నియోజకవర్గంలో ఐటి అబ్ నిర్మాణం చేసి ప్రారంభించుకోవడం కూడా జరిగింది అది మనందరి కళ్ళ ముందు కనిపిస్తుంది మనం చూస్తున్నాం మెడికల్ కాలేజీ నిర్మాణం ఎన్జీ కళాశాల నిర్మాణం జరుగుతుంది రోడ్ల అభివృద్ధి జంక్షన్ల సుందరీకరణ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి కాబట్టి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత నల్గొండ నియోజకవర్గ ప్రజలపై ఉందని అన్నారు కార్యక్రమంలో...... దోనాల నాగార్జున రెడ్డి నాగులపల్లి శ్యాంసుందర్ నిదానం పల్లి వెంకటస్వామి అక్కెనపల్లి తిరుమల్ నాదు అలుగు వెల్లి మధుసూదన్ రెడ్డి శ్రీపాద కృష్ణమాచారి పులిమామిడి బిక్షం రెడ్డి వంటల అవినాష్ సూది రెడ్డి లింగారెడ్డి మామిళ్ల రాజిరెడ్డి బండ మధుసూదన్ రెడ్డి శంషాద్దీన్ సిరిగిరి సురేష్ రెడ్డి శ్రీనివాస్ నాయక్ భార్గవ్ రావుల రేణుక నిదానం పెళ్లి పద్మ గాదె లక్ష్మి శోభ పూజిత మానస భాగ్యమ్మ సరిత గాయత్రి స్వాతి స్వప్న మమత కవిత శ్రీనివాస్ వేణు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ఎన్నికల ప్రచారం



**యాదగిరిగుట్ట, నవంబర్ 26 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలి అని గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హెమేందర్ గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ ప్రజలను కోరారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చేస్తున్నారు. ఇందులో భాగంగా కొత్త గుండ్లపల్లి,పాత గుండ్లపల్లి, బీసీ కాలనీ, శ్రీరామ్ నగర్, ప్రశాంత్ నగర్, గాంధీనగర్, యాదవ నగర్, యాదగిరి పల్లి,ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షం సిపిఐ పార్టీతో కలిపి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్లలో ఆలేరు నియోజకవర్గాన్ని యాదగిరిగుట్టను అభివృద్ధి చేయలేదని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఆలేరు అభ్యర్థి బీర్ల ఐలయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ముఖ్యంగా యువత నిరుద్యోగులు తటస్తుల ఓట్లే కీలకంగా కాంగ్రెస్ సిపిఐ పార్టీలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, ఎరుకల హేమేంధర్గౌడ్, ముక్కెర్ల వెంకటేష్, గుండ్లపల్లి నరసింహసిపిఐ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, బండి జంగమ్మ,ఏ వై ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు పేర బోయిన మహేందర్, గుండ్లపల్లి ముత్యాలుగౌడ్, వెంకటేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వెంటే మేము–విద్యా సంస్థల ఐక్యవేదిక భూపాలన్న గెలుపే మా లక్ష్యమంటూ ఏకగ్రీవ తీర్మానం

**నల్గొండ –నవంబర్ 26(మనం న్యూస్)** ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్నా అర్హులైన సిబ్బందికి రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు, గృహలక్ష్మి మరియు డబల్ బెడ్రూమ్ మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి గారు అన్నారు. స్థానిక ఎన్.ఆర్.ఎస్ గార్డెన్ మర్రిగూడ బైపాస్ యందు ఏర్పాటు చేసిన నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధి విద్యా సంస్థల ఐక్య వేదిక ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కంచర్ల భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ..తన గెలుపు కొరకు సంఘీభావం ప్రకటించిన ప్రైవేటు విద్యా సంస్థల సిబ్బంది మరియు యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ట్రాస్మాగౌరవ అధ్యక్షులు యానాల ప్రభాకర్ రెడ్డి మరియు విద్యా సంస్థల ఐక్య వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ ..




తెలంగాణా రాష్ట్ర అభివృద్ధిని కొనసాగించాలంటే మరోమారు బి.ఆర్.ఎస్. కె పట్టం కట్టాలని దానిలో భాగంగా మన నల్గొండ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డీని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కార్యదర్శి తలకోల పురుషోత్తం,,డిగ్రీ మరియు పీజీ కళాశాలల సామాల వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల సంఘం అధ్యక్షులు చందం శ్రీను, ట్రాస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.రావ్, పట్టణ అధ్యక్షులు ఎం.డి అజీజ్, ఇంజనీరింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్, లీగల్ సెల్ సలహాధారు కె.జవహర్, కేజీ టు పీజీ పరిశీలకులు ఇ.రాధాకృష్ణ, గొర్రె వెంకట్ రెడ్డి, వై శివశంకర్, ఎ. ప్రణీత్, పాముల అశోక్, గిరిధర్ గౌడ్, శ్రీమతి అమరావతి, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షబ్బీర్ అలీ, జిల్లా టి.పి.టి ఫేడరేషన్ ప్రతినిధులు బక్క నర్సింహా, ఏ.వెంకన్న, బి.రాం బాబు, బొజ్జ రాజు మరియు టి.పి.టి. ఫోరం ప్రతినిధులు మధుమూర్తి, సంజీవ రెడ్డి, సోమయ్య సహా వందలాది మంది నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రైవేటు విద్యా సంస్థల ఉపాధ్యా యులు, లెక్చరర్స్,యాజమాన్య ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

### – హాజరైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి దీప్తి

**నల్గొండ నవంబర్ 26( మనం న్యూస్)** భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యం లో నల్గొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆఫీస్ పరిధిలో గల గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు న్యాయ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జ్ దీప్తి మాట్లా డుతూ భారతదేశంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 26 న జరుపుకుంటారని లి1979 లో నాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్సరం నవంబర్ 26 న నేషనల్ లా డే నిర్వహించాలని ప్రకటించారనిలి 1949లో భారత రాజ్యాంగ కమిటి రాజ్యాంగ ముసాయి దాను చేపట్టి కమిటీ సభ్యులు 1949 నవంబరు 26వ తేదీన తొలి ముసాయిదా



పత్రాలపై సంతకాలు చేశారు అని తెలిపారు. 1950 జనవరి 26 వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది అని రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం కాబట్టి రాజ్యాంగ ముసాయిదా పత్రాలపై తొలి సంతకాల రోజైన నవంబరు 26 తేదిని భారత రాజ్యాంగ దినోత్సవముగా ఎంచుకు న్నారు అని అన్నారు. ఈ దినోత్సవము నాడు న్యాయవాదులు సమావేశమై న్యాయాన్ని కాపాడాలని విద్యార్థులతో న్యాయ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏటి.డబ్ల్యూ. ఓ లక్ష్మారెడ్డి, హెచ్.డబ్ల్యూ.ఓ విజయ లక్ష్మి గారు, లీగల్ సర్వీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీ భీమనపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



**భువనగిరి, నవంబర్ 26 (మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి పట్టణ మున్సిపాలిటీలో కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఆధ్వర్యంలో 17వ వార్డులో పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేనటువంటి గొప్ప గొప్ప పథకాలను రాష్ట్రంలో అమలు చేయడం జరిగిందని, ఆ పథకాలే శేఖర్ రెడ్డిని గెలిపిస్తాయని వారన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం ఏనాడు కూడా పనిచేయనటువంటి నాయకులు మీ ముందుకు వస్తున్నారని అలాంటివారిని నమ్మి ఓట్లేసి మోసపోవద్దని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని ఇందులో ఎలాంటి సందేహం పడాల్సిన అవసరం లేదని కార్యకర్తలు పట్టుదలతో శేఖర్ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని వారు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దోమలు సుధాకర్ రెడ్డి ,కో ఆప్షన్ నెంబర్ రాచమల్ల రమేష్, నువ్వుల సత్యనారాయణ, జితేందర్ రెడ్డి,17వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె శ్రీనివాస్, జిల్లా వెంకటరమణ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్, దండబోయిన బాలరాజ్, దొసపటి హరీష్, ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# అక్రమంగా భూమిలోకి చొరబాటు

### – అడ్డు వచ్చిన యజమానిపై దాడికి యత్నం





**యాదగిరిగుట్ట నవంబర్ 26 (మనం న్యూస్):** నేను లేని సమయంలో నా భూమిని కబ్జా చేయాలని కొందరు వ్యక్తులు చూస్తున్నారని దానికి ఓ రియల్ ఎస్టేట్ సంస్థ అండదండలు ఉన్నాయని నా భూమిలో నేను వేసిన ఫెన్సింగ్ ను తొలగించి నాపై దాడికి దిగుతున్నారని బాధితుడు సుంకోజి సురేష్ తెలిపారు. తాము 2015లో మాసాయిపేట గ్రామానికి చెందిన నలుబోలు శ్రీనివాస్ రెడ్డి ద్వారా గ్రామంలోని రైతులకు చెందిన 726 సర్వే నెంబర్ లోని 23 ఎకరాల భూమిని కొని రిజిస్ట్రేషన్ చేసుకున్నాన ని అదే సంవత్సరం ఇట్టి భూమికి నాలా కన్వర్షన్ కూడా చేయించాము. ఆ తర్వాత ఈ భూమికి హద్దు రాళ్లు పాతుకొని చుట్టూ ఫెన్సింగ్ చేసుకున్నాము 2020 వరకు కూడా ఈ భూమి మాకబ్జాలోనే ఉంది. కరోనా సమయంలో హైదరాబాదుకు వెళ్లగా మేము లేని సమయం చూసి ఇదే 726 సర్వే నెంబర్ లోని ప్రక్కన భూమి గల స్పెక్ట్రా వెంచర్ యజమాని, అతని అనుచరులు జెసిబి ని తీసుకువచ్చి హద్దురాళ్ళను, ఏర్పాటుచేసిన బోర్డులను జెసిబి లతో తొలగించి మా భూమిలో పనిచేస్తున్న పనివాళ్లను కూడా తీవ్ర దుర్భాషలాడుతూ బెదిరించారు. మూడు రోజుల క్రితం వచ్చి ఈ భూమి మాది ఖాళీ చేసి వెళ్లకపోతే క్యాబిన్ ను బాంబులు పెట్టి లేపేస్తానని బెదిరింపులకు గురి చేశాడని వాపోయారు. ఇట్టి విషయం గురించి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ విషయమై కోర్టును ఆశ్రయించడం జరిగిందని అన్నారు.తనను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

# ఛాయా సోమేశ్వర ఆలయంలో ఘనంగా జ్వాల తోరణం



**నల్గొండ నవంబర్ 26 (మనం న్యూస్):** నల్గొండ పట్టణంలోని పానగల్ లో గల ఛాయా సోమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం జ్వాలా తోరణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ మరియు రుద్రసేన ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి నిరంతరాయంగా అభిషేకాలు నిర్వహించారు. జ్వాలతోరణాన్ని గౌరవ కలెక్టర్ శ్రీ కర్ణన్ గారు, నల్గొండ జిల్లా మెజిస్ట్రేట్ నాగరాజు గారు జ్వాలా తోరణాన్ని వెలిగించి ప్రారంభించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంత రెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున జ్వాలా తోరణాన్ని నిర్వహిస్తారని జ్వాల తోరణం దర్శించుకోవడం వలన మానవులకు పునర్జన్మ ఉండదని మరియు సకల పాపాలు నశిస్తాయని మనకు పురాణాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. భక్తులు కోనేటి దగ్గర దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో గౌరవ కలెక్టర్ శ్రీ కర్ణన్ గారు, జిల్లా జడ్జ్ నాగరాజు గారు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ఆలయ మేనేజర్ చింతల సత్యనారాయణ, శ్రీనివాస్ శర్మ, గుండగోని శ్రీదేవి సోమశేఖర్, చింత బిక్షపతి, శిరస్సు నగేష్, బిష్టు రవి, కాసర్ల శేఖర్ రెడ్డి, ధారా వెంకట్, హరిబా బు, చింతల వెంకటరెడ్డి, గట్ల భరత్ రెడ్డి, ఆలయ అర్చకులు జంగం ఉదయ్ కుమార్, జంగం అజయ్ కుమార్ మరియు పురాతన దేవాలయాల సేవ ట్రస్టు సభ్యులు, వేద పాఠశాల విద్యార్థులు, రుద్రసేన సభ్యులు పాల్గొన్నారు.

# చల్లమల్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### –సరంపేట మాజీ సర్పంచ్ కాట్రోత్ రాజు నాయక్




**మర్రిగూడ,(నవంబర్ 26),మనం న్యూస్:** మర్రిగూడ మండల కేంద్రంలో ఆదివారం రోజున పత్రిక విలేకరుల సమావేశంలో సరంపేట మాజీ సర్పంచ్ కాట్రోత్ రాజు నాయక్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎమ్మెల్యేల పనితీరును చూశారని వీరితో ఈ నియోజక వర్గానికి ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాబట్టి నియోజకవర్గం ప్రజలు కచ్చితంగా మార్పు కోరుకుంటున్నారని ఆ మార్పు బిజెపి ప్రభుత్వంతోనే వస్తుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రికి అవకాశం కల్పిస్తుందని, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, గిరిజనుల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, అందుకే మన మండల ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, కచ్చితంగా మన నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మార్పు కావాలని ఆ మార్పు బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని రాబోయే ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాస అమరేందర్ రెడ్డి, పిట్టల శ్రీనివాస్, సరంపేట మాజీ సర్పంచ్ రాజు నాయక్, సరంపేట ఉపసర్పంచ్ జెల్లాకుల సైదులు, రాజేందర్ నాయక్, కిషోర్, దామెర జీవన్, రావుల రమేష్ గౌడ్, మధు, గిరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కుంభంను గెలిపించాలని కోరుతూ తనయుడు శ్రీరామ్ రెడ్డి వలిగొండలో ప్రచారం



**వలిగొండ, నవంబర్ 26 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం రాత్రి వలిగొండ మండల కేంద్రంలో వందలా ది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్ కుమార్ రెడ్డికి ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గం ను అన్ని విధాలు అభివృద్ధి చేస్తాడని, ప్రతి ఒక్కరు ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయనను ఇంటికి సాగనంపడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అవుతాయని శ్రీరామ్ రెడ్డి తెలిపారు. స్థానికుడైన అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, కాసుల వెంకన్న, బత్తిని లింగయ్య, సహదే వ్, సత్యనారాయణ, పబ్బు సురేందర్, బత్తిని నాగేష్, సైదులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగం అందించిన ఆయుధం ఓటు



**అనంతగిరి,నవంబర్ 26(మనం న్యూస్):** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గొండ్రియాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 1949వ సంవత్సరంలో నవంబర్ 26న రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ యూత్ సభ్యులు డాక్టర్ బి.ఆర్అం బేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించినారు..ప్రతి పౌరునికి ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం కల్పించింది యూత్ సభ్యులు అన్నారు.

## సిపిఐ మండల కన్వీనర్‌గా కందుల వెంకటేశ్వర్లు




**హుజూర్నగర్,నవంబర్26,మనంన్యూస్:** సిపిఐ మండల కన్వీనర్ గా కందుల వెంకటేశ్వర్లు ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం హుజూర్నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో కందుల వెంకటేశ్వర్లు మండలంలోని అమరవరంలో ఉంటూ సిపిఐ సహాయ కార్యదర్శిగా చేసిన సేవలను గుర్తించి హుజూర్ నగర్ సిపిఐ పార్టీ మండల కన్వీనర్ గా ఎన్నుకున్నట్లు తెలిపారు. సిపిఐ పార్టీ క్రమశిక్షణకు విలువలకు కట్టుబడి ఉంటుందన్నారు. వ్యక్తులకు ప్రాధాన్యత ఉండదని పార్టీ సిద్ధాంతానికి కట్టుబడడమే ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, వేపల సింగారం సిపిఐ గ్రామ కార్యదర్శి గుజ్జుల శంబిరెడ్డి, పట్టణ కార్యవర్గ సభ్యులు జక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

**-మునుగోడు ఎంఎల్ఏ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**మర్రిగూడ, (నవంబర్ 26), మనం న్యూస్:** బిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మర్రిగూడ మండలంలోనితిరగండ్లపల్లి, తమ్మడపల్లి, అజిలాపురం, ఎరగండ్లపల్లి, రాంరెడ్డిపల్లి, శివన్న గూడ, కుదాబక్ష్ పల్లి, అంతంపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించి మూడోసారి దీవించాలని, మహిళలు బతుకమ్మలు



బోనాలు కోలాటాలతో కనువిందు చేశారు, అనంతరం గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి కూసుకుంట ప్రభాకర్‌రెడ్డి గారు మాట్లాడుతూ అనునిత్యం నియోజకవర్గంలోని ప్రజలందరికీ తాను అందుబాటులో ఉంటున్నానని, పదవుల కోసం కాదు ప్రాంత అభివృద్ధి కోసమే పని చేస్తున్నానని ఈ విషయం నియోజకవర్గ ప్రజలకు కూడా తెలుసునని వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి,వెంకటేశ్వర్ రావు,పాశం సురేందర్ రెడ్డి, లపంగి నర్సింహా,వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటిసి లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కి భారీ మెజార్టీ ఖాయం

**హుజూర్‌నగర్,నవంబర్26,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రములో..హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు భారీ మెజారిటీ ఖాయమని మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి ,కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 214 బూతు లో ఉత్తంకుమార్ రెడ్డి గారి గెలుపు కోసం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తారని తెలిపారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బూత్ కమిటీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.223 బూత్ లో.. టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎండి అజీజ్ పాషా మాట్లాడుతూ... ఉత్తమ్ ను ప్రజలందరూ దీవించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చక్రాల సురేష్, ఎస్.కె మోహిన్,చక్రాల నరసింహారావు, కొండ నాగేంద్ర,సాయి,నితిన్ కుమార్, సాత్విక, డిన్ను నాగమణి,శశి కుమారి,సింగం మౌనిక, పద్మ, స్వాతి, జై లక్ష్మి,త్రివేణి,లింగమ్మ, లక్ష్మి,జరీనా, ధనలక్ష్మి, మాణి క్యమ్మ తదితరు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నగారం శంకర్

వలిగొండ, నవంబర్ 26 (మనం న్యూస్): గాంధీభవన్లో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరికం ప్రీతం చేతుల మీదుగా ఆదివారం భువనగిరి పట్టణానికి చెందిన నాగారం శంకర్ రాష్ట్ర కన్వీనర్ గా నియామకం పత్రాన్ని అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ భారత జాతీయ విద్యార్థి సంఘం యువజన కాంగ్రెస్లో క్రియాశీలక పాత్ర పోషించి నటువంటి, నియామకానికి సహకరించినటువంటి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంక రెడ్డికి మరియు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ రెడ్డి రెడ్డికి భువనగిరి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బిఆర్ఎస్, బిజెపిలు దళితులకు చేస్తున మోసలను దళితులకు వివరించి దళిత బంధు, దళితులకు మూడు ఎకరాల భూమి పేరుమీద దళితులను మోసం చేస్తున్నారని దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆయన తెలియజేశారు.

## కోదాడని విద్య, వైద్య పారిశ్రామిక, వ్యవసాయ, ఉపాధి రంగాల్లో అభివృద్ధి చేస్తా

**కోదాడ,నవంబర్ 26(మనం న్యూస్)**కోదాడ నియోజక వర్గాన్ని విద్య,వైద్య పారిశ్రామిక, వ్యవసాయ,ఉపాధి రంగాల్లో అభివృద్ధి చేస్తానని కోదాడ నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకర లింగారెడ్డి అన్నారు.ఆదివారం కోదాడ పట్టణంలోని పలు వార్డుల్లో ముమ్మర ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించానన్నారు. ఒంటరి మహిళలు వితంతువులు అనాధలకు విద్యాంగులకు వికలాంగులకు ప్రతినెల పదివేల రూపాయలు పెన్షన్ అందించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు మరియు యస్ యస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండలంలో కాంగ్రెస్‌కు భారీ షాక్

**- కుత్బుషాపురం కు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిజెపిలో చేరిక**

**- ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలత రెడ్డి సమక్షంలో బిజెపి కండువాలు కప్పుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు**

**గరిడేపల్లి/నేరేడుచర్ల,నవంబర్26,మనంన్యూస్:** హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మండలంలోని కుత్బుషాపురం చెందిన 50 మంది యువకులు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి చల్లా శ్రీలత రెడ్డి బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి పార్టీలో చేరిన వారిలో అబ్బ గాని వినోద్, కారుంగుల సైదులు, కారింగుల వాసు, అనిల్, అబ్బ గాని వెంకటేష్, గోపి, ఆకుల శ్రీనులు ఉన్నారు..ఈ సందర్భంగా చల్ల శ్రీలత మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి



కష్టాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. నేరేడుచర్లలో... నేరేడుచర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మండలంలోని చిల్లేపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువకులు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి చల్లా శ్రీలత రెడ్డి బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి పార్టీలో చేరిన వారిలో కుంచం సైదులు,పల్లపు సతీష్,సైదులు, ఓర్సు శ్రీను,సోమయ్య,వినయ్,జాని,కొండ అంజయ్య,శ్రీనులు ఉన్నారు... ఈ సందర్భంగా చల్ల శ్రీలత మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు.

## ఎర్రజెండతోని అభివృద్ధి సాధ్యం

**సీపీఎం హుజూర్ నగర్ ఎమ్మెల్యే.అభ్యర్థి మల్లు లక్ష్మీ**

**గరిడేవల్లి,నవంబర్26,మనంన్యూస్:** గరిడేపల్లి మండలంలోని సీపీఎం హుజూర్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి: మల్లు లక్ష్మి ఓటర్లను ఆకర్షించారు. ఆదివారం గ్రామంలో పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అధ్యక్షతన గరిడేపల్లి కల్మల్ చెరువు అప్పన్నపేట కీతవారిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జనందిన్న మీదుగా సాగించి ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఎవరికోసం జరిగిందో ఒకసారి గుర్తు ఎచ్చుకోవాలన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరగగా క్రమేది అది వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రూపాంతరం చెందిందన్నారు. ఈ సందర్భంగా లక్షల ఎకరాలను పేదలకు పంచిపెట్టిన ఘనచరిత్ర కమ్యూనిస్టులదన్నారు ఈ గ్రామంలో జూలకంటి రంగారెడ్డి ఆరిబండి లక్ష్మీనారా యణ ఈ ప్రాంతంలో సీపీఐఎంబలోపేతం కోసం కృషి చేశారన్నారు. అలాంటి నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయమని వారసత్వంతో వారి అడుగుజాడల్లో నడుస్తున్నామన్నారు. పేదల కోసం దళిత గిరిజనుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, విద్యార్థి, ఆ వర్కర్లు జీతాలు పెంచడం కోసం. గ్రామపంచాయతీ



కార్మికుల జీతాలు పెంచడం కోసం, ధార్మిక వర్గాల కోసం వారి హక్కుల కోసం ఎర్రజెండా పోరాటం చేసిందన్నారు. ఏ పోరాటం చూసినా ఎర్రజెండా చేసిందని, టీఆర్ఎస్, కాంగ్రెస్ లు ఏనాడూ పోరాడింది లేదన్నారు. ఎన్నికల్లో కెసీఆర్ ఇచ్చిన చర్చ వాగ్దానం నెరవేరలేదని విమర్శించారు. మహిళలందరి కోసం పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి మహిళలకు మొండిచేయి చూపారని తెలిపారు. పోరాట చరిత్ర ఉన్న పార్టీ సీసీఎం మాత్రమేనన్నారు. అందుకే ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ఏకలక్ష్మి రాష్ట్ర కార్యదర్శి గీత కార్మికుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మండల నాయకులు తుమ్మల సైదయ్య బొల్లిపల్లి శ్రీనివాస్ అమలవరపు నాగయ్య ప్రధాన సైదులు కవులమ్మ నాగమణి సాయి మహేష్ పాల్గొన్నారు.